ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 29.06.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశానికి ప్రజాస్వామ్యమే ఆయువుపట్టని, అప్రజాస్వామ్య విధానాలను ప్రజలు ఎన్నటికి సహించరని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఆకాశవాణిలో తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి ప్రసంగించారు.

2. మహిళల నేతృత్వంలో అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టిస్తోందని, మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

3. ఈరోజు గణాంకాల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

4. US OPEN 2025 బ్యాడ్మింటన్ పోటీల్లో మహిళల సింగిల్స్ లో భారత్ కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి తన్వీ శర్మ - ఉక్రెయిన్ కు చెందిన పోలినా బుర్హోవాను ఓడించి ఫైనల్ కు చేరుకున్నారు.

**మన్ కీ బాత్**

మన దేశానికి ప్రజాస్వామ్యమే ఆయువుపట్టు అని, అప్రజాస్వామ్య విధానాలను ప్రజలు ఎన్నటికి సహించరని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ... దేశంలో అత్యవసర పరిస్థితి విధించి, 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మనం - 'సంవిధాన్ హత్యా దివస్' జరుపుకున్నామని, 1975 నాటి అత్యవసర పరిస్థితి కాలంలో రాజ్యాంగాన్ని ధిక్కరించి న్యాయ వ్యవస్థను తమ ఆధీనంలో ఉంచుకోవాలని

ప్రయత్నించారని, కానీ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో అప్పటి పాలకులు తలవంచక తప్పలేదని గుర్తు చేశారు. అంతిమంగా ప్రజలు, ప్రజాస్వామ్యం విజయం సాధించాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

బైట్ ... ఎమర్జెన్సీ

మహిళల నేతృత్వంలో అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టి స్తోందని ప్రధానమంత్రి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని భద్రా ద్రీ కొత్తగూడెం జిల్లా స్వయం సహాయక బృందాలు సాధించిన విజయాల గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు . అక్కడి మహిళలు పొలాల్లో కూలీలుగా పనిచే స్తూ చిరుధాన్యాలు- శ్రీఅన్న- నుండి బిస్కెట్లు తయారు చేస్తున్నారు. ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుండి లండన్ వరకు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరుతో ఎగుమతి అవుతున్నాయి . అదే విధంగా ఈ మహిళలు 'గిరి శానిటరీ ప్యాడ్లు ' తయారు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు నెలల్లోవారు 40,000 ప్యాడ్‌లను తయారు చేసి పాఠశాలలు, సమీపంలోని కార్యాలయాలకు తక్కువ ధరకే పంపిణీ చే స్తున్నారని ఇది ఎంతో అభినందనీయమని ప్రధానమంత్రి అన్నారు.

బైట్ ... నరేంద్రమోదీ

ఈ సందర్భంగా ప్రధానమంత్రి తన మన్ కీ బాత్ లో భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా మహిళలు చేసిన భద్రాద్రీ మిల్లెట్ మ్యాజిక్, గిరి సానిటరీ ఫ్యాడ్స్ తయారీ గొప్ప కార్యక్రమాన్ని ప్రశంసించడంపై జిల్లాలోని స్వయం సహాయక సభ్యురాలు లలిత తన సంతోషాన్ని ఆకాశవాణితో పంచుకున్నారు.

**బైట్ .. తెలంగాణ, భద్రాద్రీ మహిళలు**

దేశంలో అత్యధిక శాతం ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఏదో ఒక సామాజిక రక్షణ ప్రయోజనాన్ని పొందుతున్నార ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ... దేశ జనాభాలో 64 శాతం కంటే అధికంగా దాదాపు 95 కోట్ల మంది ప్రజలు ఈ సామాజిక భద్రతా పథ కాల ప్రయోజనాన్ని

పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తన నివేదికలో ప్రస్తావించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఆరోగ్యం నుంచి సామాజిక భద్రత వరకు ప్రతి రంగంలోను దేశం సంతృప్తికరమైన భావనతో పురోగమిస్తోందని ఆయన విశ్లేషించారు.

బైట్ ... స్కీమ్స్

ఇటీవల జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల గురించి పేర్కొంటూ... ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం సముద్ర తీరంలో మూడు లక్షల మంది తో కలిసి యోగా చే సి, అరుదైన రికార్డును సృష్టించడం ఎంతో అద్భుతమైన విషయమని ప్రధానమంత్రి అన్నారు. రెండు వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు చే యడం ప్రశంసనీయమని అన్నారు. అలాగే నౌకల్లో కూడా నావికా దళ సిబ్బంది యోగా ప్రదర్శన చేయడం ఎంతో విశేషమని ఆయన అన్నారు. అదే విధంగా తెలంగాణలో మూడు వేల మంది దివ్యాంగులు సమష్టిగా యోగా శిబిరంలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

బైట్ ... యోగా

డాక్టర్లు, చార్టడ్ అకౌంటెంట్ల లు సమాజానికి మూలస్థంభాల ని, మన జీవితాలను మెరుగు పరుస్తారని ప్రధానమంత్రి అన్నారు. జులై 1న ఈ రెండు వృత్తుల వారు జాతీయ దినోత్సవాలు జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ... వైద్యులు మన ఆరోగ్య రక్షకుల ని, అలాగే చార్టర్డ్ అకౌంటెంట్ - ఆర్థిక జీవితానికి మార్గదర్శకులని ప్రధానమంత్రి కొనియాడారు.

NSD

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**STATISTICS DAY**

ఈరోజు గణాంకాల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. గణాంకాలు, ఆర్థిక ప్రణాళికల రంగంలో ప్రముఖ వ్యక్తి ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాలనోబిస్ జయంతిని పురష్కరించుకుని ప్రతి ఏడాది ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. దేశంలో సుపరిపాలన, నిర్ణయాత్మక చర్యలకు సకాలంలో మద్దతు అందించిన జాతీయ నమూనా సర్వే గణాంకాల సమాచారానికి గుర్తుగా ఈ ఏడాది జాతీయ నమూనా సర్వేకు 75 సంవత్సరాలు అనే ఇతివృత్తాన్ని ఈ ఏడాది ఎంపిక చేశారు. కాగా, ఈ సందర్భంగా న్యూఢిల్లీలో ఈరోజు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రావ్ ఇంద్రజీత్ సింగ్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ నమూనా సర్వే 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక స్మారక నాణాన్ని, స్టాంపును విడుదల చేస్తారు.

**NSD**

**TELANGANA - AMIT SHAH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రైతుల ఆవిష్కరణలకు సంబంధించి నవ శకానికి నాంది పలికే ఉద్దేశ్యంతో రూపొందించిన అధికారిక లోగోను కూడా అమిత్ షా ఆవిష్కరిస్తారు. దశాబ్దాలుగా వివిధ హోదాల్లో ఈ ప్రాంతంలో ప్రజలకు సేవ చేసిన ప్రముఖ నాయకుడు డి. శ్రీనివాస్ విగ్రహాన్ని కూడా అమిత్ షా ఆవిష్కరిస్తారు. అనంతరం నిజామాబాద్ లో రైతుల ర్యాలీని ఉద్దేశించి కేంద్ర మంత్రి ప్రసంగిస్తారు. కాగా, తన పర్యటన ఈ సందర్భంగా అమిత్ షా హైదరాబాద్ లో తెలంగాణ బిజెపి నాయకులతో సమావేశమవుతారు.

**NSD**

**PURI - STAMPEDE**

ఒడిస్సా లోని పూరీలో శ్రీ గుండిచా ఆలయానికి సమీపంలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మరణించగా, 10 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఉదయం 4 గంటల సమయంలో ఆలయ

ప్రాంగణంలో వందలాది మంది భక్తులు గుమిగూడిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

**NSD**

**US OPEN 2025 BADMINTON**

US OPEN 2025 బ్యాడ్మింటన్ పోటీల్లో మహిళల సింగిల్స్ లో భారత్ కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి తన్వీ శర్మ ఫైనల్ కు చేరుకున్నారు. గత రాత్రి అమెరికా లోని కౌన్సిల్ బ్లఫ్స్ లో జరిగిన పోటీలో ఉక్రెయిన్ కు చెందిన పోలినా బుర్హోవాను ఓడించి తన్వీ శర్మ ఫైనల్ కు చేరుకున్నారు. పంజాబ్ లోని హోషియార్ పూర్ కు చెందిన ఈ 16 ఏళ్ల క్రీడాకారిణి ప్రపంచ నంబర్ 40 క్రీడాకారిణి బుర్హోవాను 21-14, 21-16 పాయింట్లతో ఓడించారు. కాగా, ఈ సాయంత్రం జరిగే ఫైనల్ పోటీలో తన్వీ శర్మ చైనాకు చెందిన ప్రపంచ నంబర్ 21 క్రీడాకారిణి బివెన్ హాంగ్ తో తలపడతారు.

**NSD**

**DHAM YATRA**

ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా చార్ ధామ్ యాత్రను రా నున్న 24 గంటలు నిలిపివేశారు. హరిద్వార్ , రిషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, వికాస్‌నగర్‌లలో యాత్రికులను ఆపాలని పోలీసులు, అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా, ఉత్తరాఖండ్ లోని ఉత్తర కాశీ జిల్లాలో బర్కోత్ తహిసిల్ సమీపంలో భారీ వర్షాల కారణంగా నిర్మాణంలో ఉన్న భవనం వద్ద పని చేస్తున్న 9 మంది కార్మికులు గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర విపత్తు, స్పందన దళం SDRF, పోలీస్, రెవెన్యూ విభాగాలు వెంటనే సహాయక చర్యలను ప్రారంభించింది. గత రాత్రి నుండి కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో సాధారణ జనజీవణం అస్తవస్తమైందని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు.

**NSD**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**DIWAKER DP-1 29.06.2025**

**PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi has asserted that from health to social security, the country is moving ahead with the feeling of saturation in every field, which is also a great picture of social justice. He said presently, most of the populace in India is taking advantage of one social protection benefit or the other. Sharing his thoughts in the Mann Ki Baaat Programme of Akashvani today, Mr Modi spoke about the International Labour Organisation ILO report, where it has been mentioned that more than 64 per cent of the population of India is now definitely availing of some social protection benefit or the other. He added that social Security is one of the biggest coverages in the world as around 95 crore people of the country are getting the benefit of some or the other social security schemes. He also said that the government schemes were reaching less than 25 crore people in the country till 2015. Mr. Modi highlighted that these successes have instilled a belief that the coming times will be even better and India will become even stronger at every step.

**BYTE- PM**

Prime Minister Modi also mentioned about the WHO declaring India Trachoma free, saying it is the result of the hard work of lakhs of people who fought this disease tirelessly, without a break. Mr Modi said, Swachh Bharat Abhiyan has helped in eradicating it and Jal Jeevan Mission also contributed a lot to this success. He said, that this success also presents a great picture of social justice.

Talking about the emergency, the Prime Minister said, with the power of public participation, big crises can be confronted, and it was the strength of the people they did not bow down, did not break down and did not accept any compromise with democracy. He said, those who imposed the emergency not only murdered the constitution, but they also had the intention to keep the judiciary as their what he called slave. Mr Modi said, during this period, many people were subjected to severe torture, students too were harassed, and freedom of expression was stifled. Mr Modi added that just a few days ago, the imposition of emergency on the

country completed its 50 years and the countrymen observed the Samvidhan Hatya Diwas. He said, the nation should always remember all those people who fought the emergency with fortitude as it inspires them to remain constantly vigilant to keep the Constitution strong and enduring.

**BYTE- PM**

Mentioning International Yoga Day, which was celebrated on 21st of this month, Mr Modi said, crores of people across the country and the world participated in it. He said, more and more people are adopting yoga in their daily lives. The Prime Minister observed that three lakh people performed yoga together on the beach of Visakhapatnam, and more than two thousand tribal students performed 108 Surya Namaskars for 108 minutes there. The Prime Minister also said, this time the theme was also very special- 'Yoga for One Earth, One Health'. He said, it is not just a slogan but a direction which makes people realise the essence of Vasudhaiva Kutumbakam.

Speaking about pilgrimage, Mr Modi mentioned about Kailash Mansarovar Yatra, Amarnath Yatra, and Jagannath Rath Yatra. He said, from North to South, East to West, these Yatras are a reflection of the spirit of Ek Bharat-Shrestha Bharat. He highlighted that these religious pilgrimages are also a great opportunity for the spirit of service. The Prime Minister noted that when any pilgrimage takes place, more people engage in serving the pilgrims than the number of people who undertake the pilgrimage. He stated that people set up free food distribution stalls, drinking water stalls, medical camps and other facilities with a spirit of service.

**BYTE- PM**

**<><><><>ANUPAM/1114**

**PURI - STAMPEDE**

At least three people were killed and over 10 injured in a stampede near Shree Gundicha Temple in Puri, Odisha. The incident took place around 4 AM when hundreds of devotees gathered near the temple. The injured have been admitted to a nearby hospital.

**<><><>S N PATNAYAK/PHONE/0954**

**STATISTICS DAY**